News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :120 | ఖమ్మం | సోమవారం, జూన్ 17, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రుణమాఫీ కటాఫ్ ఖరారు!

**2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు**

**ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల మాఫీ.. ఒకే విడతలో**

**రూ.35 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా**

**భూమి పాస్‌బుక్, రేషన్, ఆధార్ ప్రామాణికంగా అర్హత**

**పీఎం కిసాన్ అందని వారికి వర్తింపజేయాలా? వద్దా?..**

**అన్నదానిపై పరిశీలన.. కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు**



సీకే న్యూస్ హైదరాబాద్ : రైతుల రుణమాఫీ విషయంలో కృతనిశ్చయంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తోంది. ఇప్పటికే నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ తేదీపైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ.2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ తేదీ ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ.35 వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం. కాగా, రుణమాఫీకి అర్హులైన రైతు కుటుంబాలను గుర్తించేందుకు భూమి పాస్‌బుక్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులను ప్రామాణికంగా విడతలుగా కాకుండా.. ఒకేసారి మాఫీ రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో విడతకు రూ.25 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.లక్ష మాఫీ చేసినప్పటికీ పలు ఇబ్బందులు తలెత్తాయి.
అసలు రుణంలో నుంచి కొంత మొత్తాన్ని మాఫీ చేయగా, మిగిలిన రుణానికి వడ్డీ పడింది. దాంతో ప్రభుత్వం చెల్లించింది కేవలం వడ్డీలకే సరిపోయింది తప్ప.. రైతులకు పెద్దగా న్యాయం జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయాలని యోచిస్తోంది. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయంలో ఉంది. ఇక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనర్హులుగా ఉన్నవారికి రుణమాఫీ అందించాలా? లేదా? అన్నదానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పీఎం కిసాన్‌లో కేంద్ర ప్రభుత్వం అందించే సాయం.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారికి అందడంలేదు. దీంతో రుణమాఫీ విషయంలోనూ అదే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందన్న విషయాన్ని పరిశీలిస్తోంది. వీటన్నింటిపైనా కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు చేయనుంది.

**విడతలుగా కాకుండా.. ఒకేసారి మాఫీ**

రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో విడతకు రూ.25 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.లక్ష మాఫీ చేసినప్పటికీ పలు ఇబ్బందులు తలెత్తాయి. అసలు రుణంలో నుంచి కొంత మొత్తాన్ని మాఫీ చేయగా, మిగిలిన రుణానికి వడ్డీ పడింది. దాంతో ప్రభుత్వం చెల్లించింది కేవలం వడ్డీలకే సరిపోయింది తప్ప.. రైతులకు పెద్దగా న్యాయం జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయాలని యోచిస్తోంది. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయంలో ఉంది. ఇక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనర్హులుగా ఉన్నవారికి రుణమాఫీ అందించాలా? లేదా? అన్నదానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పీఎం కిసాన్‌లో కేంద్ర ప్రభుత్వం అందించే సాయం.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారికి అందడంలేదు. దీంతో రుణమాఫీ విషయంలోనూ అదే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందన్న విషయాన్ని పరిశీలిస్తోంది. వీటన్నింటిపైనా కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు చేయనుంది.

## శ్రీశైలం, సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రసక్తే లేదు



సీకే న్యూస్ హైదరాబాద్ : కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన, చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని నొక్కిచెప్పిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి.. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని న్యాయవాదులకు సూచించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌తో ఆదివారం సమావేశమైన మంత్రి.. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు, సుప్రీంకోర్టులో ఉన్న పిటిషన్లపై ఆరా తీశారు. అవి ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో వైద్యనాథన్ వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీలో

వివరాలు 2లో..

## కేసీఆర్‌కు వ్యవస్థపై నమ్మకం లేదు..

**జ్యుడీషియల్ కమిషన్ చైర్మన్‌కు విచారణ చేసే చట్టబద్ధత లేదనడం సరికాదు: భట్టి**

**కేసీఆర్‌కు భయం పట్టుకుంది: జీవన్‌రెడ్డి**

**విచారణను తప్పించుకోవాలనే.. నిరంజన్**

వివరాలు 2లో..



## 'ఇక నేనే రంగంలోకి దిగుతా'..

**గోవధపై చికోటి ప్రవీణ్ కీలక వ్యాఖ్యలు**



సీకే న్యూస్ హైదరాబాద్ :బక్రీద్ సందర్భంగా ఎన్నోచోట్ల గోవులను అక్రమంగా వధించేందుకు తరలిస్తున్నారని, మెదక్‌లో గోవధకు తీసుకెళ్తున్న గోవులను

వివరాలు 2లో..

## పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే అమరావతి



**15 రోజుల్లో అధ్యయనం చేసి కాలపరిమితి నిర్దేశం**

**తొలి దశలో 48 వేల కోట్ల ఖర్చు.. 3 విడతల్లో కలిపి లక్ష కోట్ల వ్యయం.. రైతులకు కచ్చితంగా న్యాయం చేస్తాం**

**మంత్రి నారాయణ స్పష్టీకరణ.. బాధ్యతల స్వీకారం**

సీకే న్యూస్ హైదరాబాద్ : రాజధాని అమరావతి నిర్మాణ పనులను త్వరలోనే చేపడతామని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం

వివరాలు 2లో..

## గుట్టువీడిన.. రాజకోట రహస్యం!

**రుషికొండపై రూ.500 కోట్లతో జగన్ జల్సా మహల్**

**మూడేళ్ల తర్వాత వెలుగులోకి ప్యాలెస్ చిత్రాలు**

**మీడియాతో కలిసి ప్యాలెసలోకి టీడీపీ నేత గంటా**

**పర్యాటకుల పేరిట రాజభవనమే కట్టేశారని ధ్వజం**

**మార్బుల్, ఇంటీరియర్‌కే రూ.కోట్లలో వ్యయం**

**సద్దాం, గాలి భవనాలను తలదన్నేలా నిర్మాణాలు**

**నాడు ప్రజా వేదిక చట్ట విరుద్ధమని కూల్చిన జగన్**

**తన కోసం ఈ భవనాన్ని ఎలా నిర్మించుకున్నారు?**

**నిర్మాణంపై త్వరలో చంద్రబాబు నిర్ణయం: గంటా**

**ప్యాలెస్‌లో 3 బ్లాకులు జగన్ ఫ్యామిలీకే**

**భార్యాభర్తలకు ప్రెసిడెన్షియల్ సూట్.. కుమార్తెలకు చెరోటి**

వివరాలు 2లో..



## జోరుగా నకిలీ మందుల దందా..

**ప్రజారోగ్యంతో కేటుగాళ్ల చెలగాటం**

**ఉత్తరాది నుంచి రాష్ట్రానికి సరఫరా**

**దాడుల్లో పట్టుబడుతున్న ముఠాలు**

**కోట్ల విలువైన ఔషధాలు స్వాధీనం**



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో నకిలీ, నాసిరకం ఔషధాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఉత్తుత్తి మందులను అమ్ముతూ కేటుగాళ్లు ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. రాష్ట్రంలో ఔషధ నియంత్రణ అధికారులు చేస్తున్న దాడుల్లో నకిలీ మందుల ముఠాలు భారీగా బయటపడుతున్నాయి. కొందరు కేటుగాళ్లు మార్కెట్‌లో పేరున్న కంపెనీల బ్రాండ్లతో నకిలీ ఔషధాలను తయారు చేస్తున్నారు. ఇటువంటి ఔషధాల్లో అసలు మందే

వివరాలు 2లో..

## 29 నుంచి అమర్‌నాథ్ యాత్ర..



సీకే న్యూస్ హైదరాబాద్ : అమర్‌నాథ్ యాత్ర 2024 జూన్ 29 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు పొంచి ఉందన్న ఇంటలిజెన్స్ సమాచారంతో భారీగా బందోబస్తు కల్పించాలని నిర్ణయించింది. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రికులకు RFID కార్డ్స్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని సమాచారం అందుతోంది. ఇవి తప్పిపోయిన యాత్రికుల సమాచారాన్ని కనుగొనేందుకు ఉపయోగపడతాయి. ఇంకా అమర్‌నాథ్ యాత్ర చేసే ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల ఇన్స్యూరెన్స్ ఇవ్వనున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్

వివరాలు 2లో..

## జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ బదిలీ

**హైదరాబాదులో జగన్ నివాసం వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత ఎఫెక్ట్**



సీకే న్యూస్ హైదరాబాద్ : హైదరాబాదు లోటస్ పాండ్ లోని ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద నిన్న కొన్ని అక్రమ కట్టడాలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బోర్కాడే హేమంత్ సహదేవరావును బదిలీ చేశారు. బోర్కాడే హేమంత్ సహదేవరావు సాధారణ

వివరాలు 2లో..

# శ్రీశైలం, సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

2015లో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన పరస్పర అవగాహనా ఒప్పందం ఆ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ఆనాడు ఏకపక్షంగా ఈ ఒప్పందం జరిగిందన్నారు.ప్రస్తుతం బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రెండు రాష్ట్రాలకు సంబంధించిన వివాదం విచారణ దశలో ఉన్నందున తుది తీర్పు వెలువడేంత వరకు కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో పంచుకునేలా తెలంగాణ వాదనలు ఉండాలన్నారు. పాత ఒప్పందాన్ని సవరించేలా పట్టుబట్టాలన్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల గురించి వైద్యానాథన్ ఈ సమావేశంలో వివరిస్తూ, న్యాయమైన వాటా దక్కేందుకు, వివాదాన్ని పరిష్కరించుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్రలతో సంప్రదింపులు జరపాలని మంత్రికి సూచించారు. చర్చలు, సంప్రదింపుల ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి.. దానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో కృష్ణా బేసిన్ విస్తీర్ణం గురించి వివరించిన మంత్రి ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, దీర్ఘకాలంగా జరుగుతున్న అన్యాయం, న్యాయమైన వాటా కోసం చేయాల్సిన పోరాటం.. వీటన్నింటిపై వైద్యనాథన్ సహా లీగల్ టీమ్‌కు సూచనలు చేశారు. రాష్ట్రానికి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా దక్కాల్సిన కృష్ణా జలాల వాటా విషయంలో అవసరమైన లీగల్ పోరాటానికి సిద్దంగా ఉండాలని న్యాయవాదులకు సూచించారు. డిపార్టుమెంట్ అధికారులు, ఇంజినీర్ల నుంచి అవసరమైన టెక్నికల్ సహకారం, వివరాలు అందుతాయాని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు, బ్రిజేశ్ ట్రిబ్యునల్ ముందు ఉన్న పిటిషన్ల విచారణ సందర్భంగా తెలంగాణకు దక్కాల్సిన హక్కుల విషయంలో రాజీ లేకుండా న్యాయమైన వాటా పొందేందుకు గట్టిగా వాదనలు వినిపించాలని సూచించారు. ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందన్న విశ్వాసాన్ని కల్పించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు)కు అప్పగించే ప్రసక్తే లేదని ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సవరించే ప్రాసెస్ ఇప్పుడు మొదలైందని, ఏపీ లేవనెత్తే వాదనలను న్యాయస్థానాల వేదికగా వాదనల ద్వారా గట్టిగా తిప్పికొట్టాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడూ తెలంగాణకు అన్యాయమే జరిగిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కూడా పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ తగిన న్యాయం జరగలేదన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాంతానికి కృష్ణా జలాలు ఏకైక ఆధారమని, ఇంతకాలం జరిగిన అన్యాయం ఇకపైన కంటిన్యూ కావడానికి వీల్లేదని, న్యాయమైన హక్కులు సాధించుకోవాల్సిందేనని సమావేశం ద్వారా స్పష్టం చేశారు. రాష్ట్ర ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజినీర్-ఇన్-చీఫ్ నాగేందర్, రాష్ట్ర ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, లీగల్ టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుట్టువీడిన.. రాజకోట రహస్యం!

చేయి వేస్తే మాసిపోయేంత వర్ణఛాయలో ఇటాలియన్ మార్బుల్ గోడలు.. ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌తో బాత్రూమ్ ఫిటింగ్స్.. ఒళ్లు పట్టించుకోవడానికి మసాజ్ (స్పా) రూమ్.. సమావేశ మందిరం సైజులో పడక గదులు.. 300 మంది గుంపుగా వచ్చినా ఒకరికి ఒకరు తగలకుండా ఉండేంత విశాలమైన కారిడార్లు.. 200 మందితో సమావేశం నిర్వహించడానికి అవసరమైన గదులు.. ముఖ్యమైన ఫైళ్లు భద్రపరచడానికి లాకర్లు.. ప్రభుత్వ నిధులతో వ్యక్తిగత వినియోగానికి ఘనుడు జగన్ కట్టుకున్న విలాసవంతమైన భవనంలో ఆదివారం కనిపించిన దృశ్యాలివి. నిర్మించిన ఏడు బ్లాకుల్లో మూడు జగన్ వ్యక్తిగత వినియోగం కోసం కట్టుకున్నారు. అందులో ఒకటి జగన్ దంపతులకు.. దాని పేరు ప్రెసిడెన్షియల్ సూట్. ఇంకో రెండు.. విల్లా సూట్స్. ఆ రెండూ కుమార్తెల కోసం చెరొకటి నిర్మించారు. మిగిలిన నాలుగింటికి కాసింత దూరంగా, ప్రత్యేకంగా సముద్రానికి అభిముఖంగా వీటిని నిర్మించారు. ప్రత్యేకంగా గేట్లు ఏర్పాటు చేశారు!

**ఈ నిర్మాణంపై త్వరలో చంద్రబాబు నిర్ణయం: గంటా**

ఉత్తరాంధ్ర ఉద్ధరణ పేరుతో విశాఖలో కాపురమంటూ సీఎంగా ఉండగా జగన్ ఆర్భాటం చేశారు. కానీ, ఇదేదో సాదాసీదా కాపురం కాదు... రూ.500 కోట్లతో రుషికొండపై కట్టుకున్న ప్యాలెస్‌లో పెట్టాలనుకున్న అత్యంత ఖరీదైన కాపురం. ఫైవ్‌స్టార్ హెూటల్, సీఎం క్యాంప్ ఆఫీస్, టూరిజం ప్రాజెక్ట్, ఫేజ్ 1, 2 అంటూ కాకమ్మ కథలు చెప్పారు. కానీ, చివరకు రాజ భవనాన్నే కట్టేసుకున్నారు. ప్రజలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటూ ఊదరగొట్టిన జగన్, ఆ ప్రజల సొమ్ముతో జల్సా మహల్‌నుఏర్పాటుచేసుకున్నారు. పైగా ఆ ఛాయలకు కూడా ప్రజలను కానీయలేదు.

కేసులు పెట్టించి జైల్లో వేయించారు. ఎన్నికల్లో జగన్ ఓడిపోవడంతో ఇప్పుడు ఈ విలాసవంతమైన భవనాలు ప్రభుత్వానికి మిగిలాయి. ఈ భవనంలో వాడిని టైల్స్ ఒక్కో చదరపు అడుగు ధర రూ.26,000గా చెప్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం మీడియా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి, భీమిలీ టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.. విశాఖ రుషికొండపై నిర్మాణాలు పూర్తి చేసుకున్న 'జగన్' ప్యాలెస్ లోపల అడుగుపెట్టారు. అక్కడి విలాసం చూసి ఆయన, మీడియాలో ప్యాలెస్ హంగులు చూసి జనమూ అవాక్కయ్యారు. అనంతరం ప్యాలెస్‌లోని రెండో బ్లాక్‌లో గంటా మిగతా నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే....

**ప్రజాస్వామ్యంలో కూడని నిర్మాణాలివి..**

"'ప్రజాస్వామ్యంలో ఈ తరహా నిర్మాణాలు ఎక్కడా చూడలేదు. రూ.91 కోట్లతో ఫైవ్‌స్టార్ హెూటల్ నిర్మిస్తామని చెప్పి.. ఏకంగా రాజ భవనాన్నే నిర్మించుకున్నారు. అప్పట్లో ప్రభుత్వం చెప్పినట్టు.. పర్యావరణ రిసార్ట్స్‌కు సంబంధించిన ఛాయలేవీ కనిపించడం లేదు. పర్యాటకుల కోసం దీనిని కడితే రాత్రికి వారు బస చేయడానికి గదులు ఉండాలి. అవి ఒక్కొక్కటి 300 నుంచి 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండాలి. ఆ సైజులో ఇక్కడి ప్యాలెస్‌లోని ఒక్క రూమ్ కూడా లేదు. బాత్రూమ్ కూడా బెడ్‌రూమ్ సైజులో ఉంది. ఫైవ్‌స్టార్ హెూటల్‌ను మించిపోయే వసతులు ఉన్నాయి. రూ.500 కోట్లతో సాగించిన ఈ ప్యాలెస్‌లో ఒక్కో హాల్, మార్బుల్, ఫర్నిచర్ ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, కర్ణాటకకు చెందిన గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి వంటి వారు నిర్మించిన భవనాలను తలదన్నేలా ఉన్నాయి. ఎంతో మోజుపడి కట్టించుకున్న భవనంలోకి అడుగుపెట్టకుండానే జగన్ అధికారం నుంచి దిగిపోవాల్సి వచ్చింది"

**నాడు విపక్ష నేతలను ప్యాలెస్‌లోకి పోనీయలేదు..**

"నాడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను ప్యాలెస్ వద్దకు వెళ్లనీయకుండా గతంలో పోలీసులు అడ్డుకున్నారు. ఎంతో మందిపై కేసులు కూడా పెట్టారు. ఈ ప్యాలెస్‌ను అప్పటి పర్యాటకశాఖ మంత్రి రోజా ప్రారంభించి వెళ్లిపోయారు. సాధారణంగా ప్రభుత్వం ఏదైనానిర్మించినప్పుడు అది ఎందుకు కడుతున్నదీ డ్రాయింగ్స్‌తో సహా డిస్‌ప్లే చేస్తారు. కానీ, దానికిభిన్నంగా అత్యంతరహస్యంగా ఎందుకు చేపట్టా రు?"

**అనుయాయులకు నిర్మాణ పనులు....**

"రుషికొండపై మొత్తం 61 ఎకరాలు ఉండగా, 9.8 ఎకరాల్లో నిర్మాణాలు సాగించారు. పాత భవనాల కూల్చివేతకు, ల్యాండ్ స్కేపింగ్‌కు టెండర్లు పిలుస్తారు. కానీ, అందుకు విరుద్ధంగా వైసీపీ నాయకులకు పనులు కట్టబెట్టారు. అంతకుముందు ఉన్న హరిత రిసార్ట్ వల్ల ఏడాదికి ఎనిమిది కోట్లు ఆదాయం వచ్చేది. దానిని కూల్చివేయడం వల్ల ప్రభుత్వానికి ఆ ఆదాయం పోయింది. 20 అడుగుల ఎత్తులో బారికేడ్లు పెట్టి మరీ భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ నిర్మాణాన్ని ఏం చేయాలన్న దానిపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారు." అని గంటా వివరించారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా జగన్ ఐదేళ్లు పాలన సాగించారని ఆయన ధ్వజమెత్తారు.

# కేసీఆర్‌కు వ్యవస్థపై నమ్మకం లేదు..

విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో కోరినట్లుగానే న్యాయ విచారణ కమిషన్‌ను వేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్వతంత్ర వ్యవస్థగా విచారణ చేస్తున్నందు వల్ల అందులో ఎవరి జోక్యం ఉండదని తెలిపారు. జ్యుడీషియల్ కమిషన్ చైర్మన్‌కు విచారణ చేసే చట్టబద్ధత లేదని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించడం.. ఆయనకు న్యాయ వ్యవస్థపై నమ్మకం లేదన్న భావనను కలిగిస్తోందన్నారు. ఇది రాచరిక వ్యవస్థ కాదన్న విషయం కేసీఆర్ గుర్తుంచుకోవాలని చెప్పారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని మోటమర్రి, పెద్దబీరవల్లి, తూటికుంట్ల గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామని, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టి కొందరు పెద్దలకు ప్రభుత్వ భూములను కట్టబెట్టే వెసులుబాటును కల్పించారని ఆరోపించారు. భూమిశిస్తుతోపాటు జమాబందీ నిర్వహించకుం డా రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. గ్రామాల్లో తాము రెవెన్యూ సదస్సులను నిర్వహించి వ్యవస్థను గాడిలో పెడతామన్నారు. కాగా, జస్టిస్ నరసింహారెడ్డి ఏం నివేదిక ఇస్తారోనని మాజీ సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. అందుకే ఉత్తర, దక్షిణ తెలంగాణ అంటూ కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ఉత్పాదన ప్రాజెక్టులన్నీ ఉత్తర తెలంగాణలోనే ఉన్నాయని, అందుకే రామగుండంలో నెలకొల్పాల్సిన ప్రాజెక్టును దక్షిణ తెలంగాణలోని దామరచర్లలో ఏర్పాటు చేయాల్సి వచ్చిందంటూ కేసీఆర్ చేస్తున్న వాదన అర్థం లేనిదని కొట్టిపారేశారు. కమిషన్‌పై ఆరోపణలు చేయడం, న్యాయవ్యవస్థను కించపరిచినట్లేనని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై దర్యాప్తు జరుపుతున్న జస్టిస్ ఘోష్ నుంచి విచారణను తప్పించుకునే ఎత్తుగడలో భాగంగానే కేసీఆర్ జస్టిస్ నర్సింహారెడ్డికి లేఖ రాశారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ ఆరోపిం చారు. జస్టిస్ నర్సింహారెడ్డిని విచారణ నుంచి తప్పుకోవాలనడం కేసీఆర్ అహంభావానికి నిదర్శనమన్నారు. కేసీఆర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జస్టిస్ నర్సింహారెడ్డిని తప్పు పట్టడమంటే విద్యుత్తు ఒప్పందాలపై అవకతవకలు జరిగినట్లేనని స్పష్టమవుతోందని టీపీసీసీ లీగల్ సెల్ వైస్‌చైర్మన్ ఉమాశంకర్ అన్నారు. విచారణకు హాజరు కాకుండా సాకులు వెదకడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కాగా, జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ లేవనెత్తిన అంశాలకు మాజీ సీఎం కేసీఆర్ వివరణ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాజకీయ కక్ష సా?ధింపు కోసమే విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని కేసీఆర్ ఎదురుదాడికి దిగడం సహేతుకంకాదని అభిప్రాయపడ్డారు.

# జోరుగా నకిలీ మందుల దందా..

- మొదటి పేజి తరువాయి

ఉండటం లేదు. అలాగే కొన్నిసార్లు అసలు మందుకు బదులు వేరే ఔషధాన్ని నింపుతున్నారు. కొద్ది రోజుల కిందట ఔషధ నియంత్రణ అ?ధికారుల దాడుల్లో ఓ కంపెనీకి చెందిన అమోక్సిలిన్ బదులు పారాసిటమాల్ ఉంచి విక్రయిస్తున్నట్లు బయటపడింది. అలాగే ఔషధాల తయారీలో వినియోగించే రసాయనాలను సమపాళ్లలో కలపడం లేదు. ఇటువంటి ఔషధాలతో ఆరోగ్యం మరింత దెబ్బతింటోంది. రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి అధికారులు ఇటీవల పెద్ద ఎత్తున దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో నాణ్యత లేనివి, నకిలీ మందులు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఘజియాబాద్, ఖాసీపూర్, ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు నకిలీ ఔషధాలు వస్తున్నాయి. గతేడాది డిసెంబరు నుంచి ఇప్పటిదాకా రూ.కోట్ల విలువైన నకిలీ ఔషధాలను డీసీఏ అధికారులు పట్టుకున్నారు.

**నకిలీ మందులను ఇలా గుర్తించండి..**

గతంలో ఒక మెడిసిన్‌ను వాడి ఉన్నట్లు అయితే.. ప్రస్తుతం మెడికల్ షాపులో తెచ్చిన మందుపై ఏమైనా అనుమానం ఉంటే.. మొదట వాడిన మెడిసిన్ స్ట్రిప్‌తో పోల్చి చూడాలి. అలాగే స్పెల్లింగ్ కూడా ఒకటి, రెండు అక్షరాలతో అసలు కంపెనీని పోలి ఉండేలా నకిలీవి ఉంటున్నాయి. కేంద్రం ఔషధాలకు సంబంధించి 300 బ్రాండ్ మెడిసిన్‌ను నోటిఫై చేసి, వాటికి బార్, క్యూఆర్ కోడ్‌ను ఇచ్చింది. ఆ బ్రాండ్స్ జాబితాను రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఉంచింది. ముందులతో అనారోగ్య సమస్యలు, అలర్జీ, ఇతర దుష్ప్రభావాలు కనిపిస్తే వాటిని అనుమానించాలి. ఇంటర్నెట్ ప్లాట్‌ఫామ్స్ నుంచి మందులను కొనొద్దు. లైసెన్స్ పొందిన మెడికల్ షాపుల నుంచే ఔషధాలు కొనాలి.

**సర్కారు సీరియస్ ..**

నకిలీ, నాసిరకం ఔషధాలపై సర్కారు సీరియస్‌సగా ఉంది. 2015 నుంచి 2022 మధ్య రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు 24,781 నమూనాలను సేకరించారు. ఇందులో 24,532 శాంపిల్స్ నాణ్యమైనవిగా తేలింది. 249 ఔషధాలు నాణ్యత లేనివిగా గుర్తించారు. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 4,127 ఔషధ నమూనాలను సేకరించారు. అందులో 78 నాణ్యత లేనివి, 59 మిస్ బ్రాండెండ్ ఉన్నాయి. టీఎసఎంఎసఐడీసీ సరాఫరా చేస్తున్న ఔషధాల్లో కూడా పది నమూనాలు నాణ్యతా పరీక్షలో ఫెయిలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 9 పోలీసు కేసులను నమోదు చేశారు. నకిలీ మందుల విషయం పౌరులకు తెలిస్తే ఔషధ నియంత్రణ మండలి టోల్ ఫ్రీ నంబరు 18005996969కు కాల్ చేయవచ్చు.

**రాష్ట్రంలో ఫార్మా రంగం స్థూలంగా ఇలా..**

బల్క్ డ్రగ్ యూనిట్స్- 183బీ ఫార్ములేషన్స్ యూనిట్స్- 159బీ హ్యూమన్ వ్యాక్సినేషన్స్ తయారీ యూనిట్స్ 10బీ మెడికల్ డివైజ్ యూనిట్స్-35బీ ఇన్‌విట్రో డయాగ్నస్టిక్స్- 8బీ డ్రగ్ పెల్లెట్స్-47బీ ఆర్-డీఎన్ఏ డిరైవ్డ్ డ్రగ్స్-5బీ బ్లడ్ ప్రొడక్ట్స్ యూనిట్స్-3బీ కాస్మెటిక్స్- 25బీ వెటర్నరీ వ్యాక్సిన్స్,డిసఇన్ఫెక్ట్స్, శానిటైజర్స్, మెడికల్ గ్యాస్ యూనిట్స్ ఇతరత్రా కలిపి-224బీ మొత్తం యూనిట్ల సంఖ్య -702బీ రిటైల్, హెూల్‌సేల్ మెడికల్ షాపులు- 43,023.

# మెదక్ వాసులకు ఐజీ రంగనాథ్ వార్నింగ్.. ఎవ్వరినీ వదిలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిన్న జరిగిన ఇరువర్గాల ఘర్షణలో అమాయకులు నష్టపోయారన్నారు.

ఇప్పటివరకు కొందరినీ అదుపులోకి తీసుకున్నాం.. బాధ్యులైన వారందరినీ అరెస్ట్ చేస్తామన్నారు ఐజీ రంగనాథ్. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులను పెట్టొద్దని సూచించారు. ఆదివారం జరిగే నల్లపోచమ్మ, సోమవారం జరిగే బక్రీద్ పండగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు మల్టీ జోన్ ఐజీ రంగనాథ్.

# జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ బదిలీ

- మొదటి పేజి తరువాయి

పరిపాలన శాఖ (జీఏడీ) వద్ద రిపోర్ట్ చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు. జగన్ నివాసం వద్ద ఫుట్ పాత్ లను ఆక్రమించి సెక్యూరిటీ అవుట్ పోస్టులను నిర్మించారని, తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయన్న ఫిర్యాదులతో ఈ కట్టడాలను కూల్చినట్టు తెలుస్తోంది.

ఈ కూల్చివేతలకు ఉన్నతాధికారుల ఆమోదం తీసుకోకుండానే ముందడుగు వేయడం పట్ల తెలంగాణ సర్కారు తీవ్రంగా పరిగణించింది. అయితే, లోటస్ పాండ్ లో జగన్ నివాసానికి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మంత్రి నిర్దేశించిన మేరకే జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఈ కూల్చివేతలకు ఉపక్రమించినట్టు సమాచారం.

## 'ఇక నేనే రంగంలోకి దిగుతా'..

- మొదటి పేజి తరువాయి

అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే హత్య చేసేందుకు ప్రయత్నించారని, కత్తితో గాయాలు చేశారని బీజేపీ నేత చికోటి ప్రవీణ్ ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తున్నారని, గోవధ చేస్తున్న వారిని అడ్డుకునేందుకు హిందువులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే హత్యకు కూడా వెనుకాడటం లేదంటే దీని వెనుక ఎంత నెట్ వర్క్ ఉందనేది రాష్ట్ర ప్రభుత్వం బయటకు లాగాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇలాంటి ఘటనల్లో తన అవసరం ఉందనుకుంటే తానే నేరుగా రంగంలోకి దిగుతానని, ఎక్కడికైనా వస్తానని చికోటి ప్రవీణ్ కుమార్ స్పష్టంచేశారు. గోవధ హిందూ సాంప్రదాయానికి విరుద్ధమని ఆయన వివరించారు. అయినా ఇతర పార్టీలు దీనికి సపోర్ట్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నారని, గోవధకు ప్రయత్నిస్తే హిందువులు ఉద్యమానికి దిగుతారని చికోటి హెచ్చరించారు. అదే జరిగితే ఏ డిపార్ట్ మెంట్ కూడా వారిని తట్టుకోలేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గోవధ తగ్గుతుందనుకున్నానని, కానీ గత ప్రభుత్వ దారిలోనే నడుస్తోందని విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గోవధను అరికట్టాలని చికోటి డిమాండ్ చేశారు.

## 29 నుంచి అమర్‌నాథ్ యాత్ర..

- మొదటి పేజి తరువాయి

సారథ్యంలో.. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను వేగవంతం చేయడంతో పాటు అదనపు బలగాలను రంగంలోకి దించాలని డెషిషన్ ఫైనల్ అయింది. పవిత్ర యాత్రకు ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని శ్రీ అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు (%బూాూదీ%) ఇటీవలే ప్రకటించింది. అమర్నాథ్ యాత్రికులు జమ్మూ కాశ్మీర్లోని బల్తాల్, పహల్గామ్ అనే రెండు మార్గాల గుండా ప్రయాణిస్తారు. గత ఏడాది 4.28 లక్షల మంది భక్తులు అమరనాథుడిని దర్శించుకున్నారని, ఈసారి ఆ సంఖ్య ఐదు లక్షలకు చేరుకోవచ్చని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దక్షిణ కాశ్మీర్ హిమాలయాలలో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్నాథ్ తీర్థయాత్ర జూన్ 29 న ప్రారంభమై ఆగస్టు 19 న ముగుస్తుంది. అయితే ప్రారంభం కావడానికి ముందు ..జమ్మూ కాశ్మీర్లోని రియాసి, కతువా, దోడా జిల్లాల్లో నాలుగు చోట్ల ఉగ్రవాదులు దాడి చేసి తొమ్మిది మంది యాత్రికులు, ఒక %జవాన్ఖీ% జవాన్ను చంపారు. ఇందులో ఏడుగురు భద్రతా సిబ్బందితో పాటు పలువురు గాయపడ్డారు.కతువా జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్ కౌంటర్లో లో ఇద్దరు పాకిస్థాన్ ఉగ్రవాదులు కూడా మరణించారు. వారి నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకాశ్మీర్ లో జరుగుతున్న వరుస ఉగ్రవాద దాడులపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్ష జరపనున్నారు. జూన్ 29 న అమర్ నాథ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో యాత్రా సన్నాహాలను, శాంతి భద్రతలను షా తెలుసుకున్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరం చేసేందుకు హెూంమంత్రి విస్తృత మార్గదర్శకాలను ఇస్తారని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.జమ్మూ కాశ్మీర్లో భద్రతా పరిస్థితి, అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి బలగాల మోహరింపు, చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్న ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల స్థితి, కేంద్ర పాలిత ప్రాంతంలో పనిచేస్తున్న ఉగ్రవాదుల బలం గురించి చర్చించారు. అమర్?నాథ్? యాత్రికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి ఆదేశించారు.

# పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే అమరావతి

- మొదటి పేజి తరువాయి

చేస్తామని స్పష్టం చేశారు. మరో 15 రోజుల్లో అధ్యయనం చేసి ఏయే పనులుఎప్పటిలోగా పూర్తి చేస్తామో కాలపరిమితి నిర్దేశిస్తామని తెలిపారు. ఆదివారం వెలగపూడి సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.48 వేల కోట్లతో అమరావతి నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టామన్నారు. చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ప్రపంచంలో టాప్ టెన్ నగరాల్లో నూతన రాజధాని నిలిచేలా పనులు చేశామని తెలిపారు. చిన్న లిటిగేషన్ కూడా లేకున్నా.. గత జగన్ ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'భూములిచ్చిన రాజధాని రైతులను నిలువునా మోసం చేసింది. మూడు రాజధానుల పేరు చెప్పి రాజధాని అమరావతిని ధ్వంసం చేసింది. దాని అరాచక పాలనతో ప్రజలు విసుగు చెంది టీడీపీ కూటమికి అధికారం ఇచ్చారు. త్వరలోనే రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభిస్తాం. మూడు దశల్లో రాజధాని అమరావతిని నిర్మించాలని గతంలో ప్రతిపాదనలు రూపొందించి అమలు చేశాం. తొలి దశ పనులకు రూ.48 వేల కోట్లు ఖర్చవుతాయి. మూడు దశల్లో కలిపి రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు వ్యయమవు తాయి' అని వివరించారు. రాజధానిపై కోర్టులో ఉన్న కేసులపై అధ్యయనం చేసి సాను కూల చర్యలు తీసుకుంటామన్నారు. రాజధాని రైతులకు కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. రాజధానిలో రోడ్ల ధ్వంసం సహా దొంగతనాలపై కచ్చితంగా చర్యలుం టా యని.. కమిటీ వేసి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

**మంత్రి పేషీలో శ్రీలక్ష్మి హల్‌చల్**

రెండు రోజుల కిందట ఐఏఎస్, ఐపీఎస్ అధికారులందరూ సీఎం చంద్రబాబును కలిసినప్పుడు ఆయన పురపాలక శాఖ ప్రత్యేక సీఎస్ శ్రీలక్ష్మి ఇచ్చిన పుష్పగుచ్ఛం తీసుకునేందుకు నిరాకరించారు. ఆ తర్వాత వైసీపీతో అంటకాగిన ఐఏఎస్‌లు అడ్డగోలుగా ఫైళ్లు నడిపిన తీరును ప్రస్తావించారు. ఆది వారం మంత్రి నారాయణ పేషీలో శ్రీలక్ష్మి హల్‌చల్ చేశారు. ఆ శాఖకు ప్రత్యేక సీఎస్ అయినందున.. నారాయణ సతీమణి వద్ద ఎక్కువ సేపు ఉండి కలుపుగోలుగా మాట్లాడే యత్నాలు చేశారు. ప్రతిదానికీ మంత్రి వద్దకు వెళ్లి మాటలు కలపడం చూస్తే మళ్లీ ఇదే శాఖలో కొనసాగే కోరిక ఆమెకు ఉందేమోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ఆ తర్వాత ఏదో ఫైలుపై సంతకాల కోసం ఆమె వస్తే నారాయణ పక్కనపెట్టారు.

# నరేంద్ర మోడీ నియంతృత్వ విధానాలను వ్యతిరేకించండి.

- రచయిత అరుంధతి రాయి, విద్యావేత్త షేక్ సాగత్ హుస్సేన్ మీద పెట్టిన ఉపా కేసులను రద్దు చేయాలి.
- మరోసారి నిరూపించుకున్న బిజెపి-ఆర్ యస్ యస్ నిరస్వరూపం.
- న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,
భారత రాజ్యాంగాన్ని వాటి హక్కులను కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండిస్తూ ప్రశ్నించే గొంతుకులను అణిచివేస్తున్న బిజెపి ఆర్ ఎస్ ఎస్ విధానాలను మరోసారి రుజువు చేసుకుందనీ అందులో భాగంగానే 14 ఏళ్ల నాటి కేసులో ఇప్పుడు ఊపా అరుంధతి రాయి షేక్ సాకత్ హుస్సేన్ గార్లపై పెట్టిన ఉపా కేసును రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు. ఉపా కింద ప్రముఖ రచయిత అరుంధతి రాయి, ప్రముఖ విద్యావేత్త షేక్ సాకత్ హుస్సేన్ ను ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. 14 సంవత్సరాల క్రితం నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో కూడిన చర్య అని విమర్శించింది. ఐపీసీ లోని 124 బి,153ఏ, 153బి, 504,505, 13, ఉపా వంటి తీవ్రమైన సెక్షన్ కింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తే వారిని అణిచివేయాలని బిజెపి- ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం భావిస్తుంది అని స్పష్టమవుతుంది. ప్రాసిక్యూషన్కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఏం. ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.ఖండిస్తుంది.ఇది బావ ప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతికార చర్యగా దీన్ని ప్రజలు గుర్తించాలని పార్టీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులందరూ పెద్ద ఎత్తున కదిలి ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

# దేవుని కార్యక్రమంలో పాల్గొన్న జూలూరుపాడు మండల నాయకులు



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్తు హాతిరామ్ నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో (పాత్రికేయులు. కొల్లిపాక చంద్రశేఖర్ ) ఇంట్లో దేవుని కార్యక్రమానికి హాజరైన జూలూరుపాడు మండల నాయకులు,వెంగన్నపాలెం %వీుజ% దుద్దుకురి మధుసూదన్ రావు గుడిపిన్ని వెంకటేశ్వర్లు నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, రామ్ శెట్టి రాంబాబు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, నరసింహారావు, చాందు, హరీష్, మిరియాల కిరణ్ కుమార్, మాడుగుల నాగరాజు, చిరంజీవి, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది


# జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సి కే న్యూస్ (సంపత్) జూన్ 16:
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న(32) పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో యాదాద్రి భువనగిరి జిల్లా పొరుగు సేవల పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీం మెంబర్ సెక్రటరీ బి.శాంతిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు %ట్ట్రిజూం://ఖ్ఖుఝుసతీఱ.వశ్రీఖఅస్త్రుఖుఝ.స్త్రశీజ.ఱఅ%/ వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5 గంటలలోగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం) ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంతకు పూర్వం ప్రజావాణి లేదా టీం కార్యాలయం యందు అప్లై చేసుకున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు గల టీం ఆఫీస్ నందు లేదా %ట్ట్రిజూం://ఖ్ఖుఝుసతీఱ.వశ్రీఖఅస్త్రుఖుఝ.స్త్రశీజ.ఱఅ%/ వెబ్సైట్ నందు సంప్రదించాలన్నారు.10 డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల కోసం ఏదైనా డిగ్రీ గ్రాడ్యుయేషన్ మరియు గుర్తింపు పొందిన ఇన్స్టిట్యూట్ నుండి %జూ+ఱజూా% సర్టిఫికేట్ ఉండాలని తెలిపారు.4 డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు అనాటమీ (డిసెక్షన్ హాల్) లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్మెంట్ నందు 1 సంవత్సరం అనుభవం ఉండాలని తెలిపారు.4 ల్యాబ్ అటెండెంట్స్ పోస్టుల కోసం %దీూజ మీూ% లేదా %ఐమీూ% ఉత్తీర్ణత మరియు పారా మెడికల్ బోర్డు యందు రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలని తెలిపారు.8 సబర్డినేట్ స్టాఫ్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు.2 రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల కోసం డిప్లమా ఇన్ మెడికల్ రికార్డ్ మరియు మెడికల్ రికార్డ్ మెయింటెనెన్స్ లో అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.4 థియేటర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత మరియు గుర్తింపుపొందిన ఇనిస్టిట్యూట్ నుండి ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు.ఇట్టి పోస్టులను మెరిట్, అర్హతల ఆధారముగా భర్తీ చేయబడునని, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 18 నుండి 44 సంవత్సరాల వయస్సు, అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, నాల్గవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ కాపీలు జతపరచి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయములోని తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్ (టీమ్) కార్యాలయములో ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలని, నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, పూర్తి వివరాలకు టీం ఆఫీస్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించాలని ఆమె అట్టి ప్రకటనలో తెలిపారు.

# హ్యాపీ ఫాథర్స్ డే శుభాకాంక్షలు

సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంలో బాధావత్ హాథి రామ్ నాయక్:

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం
- మా అమ్మ నాకు జీవితాన్ని ఇస్తే, మా నాన్న నాకు బతకడం అంటే ఏంటో నేర్పించాడు.. నా చేయి పట్టుకుని నా భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఆశతో తన జీవితాన్ని త్యాగం చేశాడు. నన్ను మంచి వ్యక్తిని చేసినందుకు ధన్యవాదాలు నాన్న..
- ఇప్పటికీ, ఎప్పటికీ నా బెస్ట్ ఫ్రెండ్ అయిన మీరు నా జీవితంలో ఉన్నందుకు థాంక్యూ నాన్న.. నేను చాలా అదృష్టవంతుడిని.. హ్యాపీ ఫాదర్స్ డే.
- కొంతమంది తండ్రులు పిల్లలతో స్నేహంగా ఉంటారు, మరికొందరు చాలా స్ట్రిక్ట్గా ఉంటారు.. అలా అని పిల్లలను ప్రేమించరని కాదు, వారు తమ ప్రేమను వ్యక్తపరిచే విధానం అది. ఒక కుమార్తెకు తన పెళ్లయ్యాక తండ్రి ప్రేమ ఏమిటో తెలుస్తుంది, కొడుకు.. అతను తండ్రి అయినప్పుడు తండ్రి గొప్పతనం అర్థమవుతుంది.. మీ కొండంత ప్రేమ ఇప్పుడు అర్థమవుతోంది నాన్న.. హ్యాపీ ఫాదర్స్ డే.
- ఎవరైనా తండ్రి కావచ్చు, కానీ కొద్దిమంది మాత్రమే మంచి నాన్న అవుతారు.. వారిలో ఒకరు మీరు. నాన్న మీరు చాలా ప్రత్యేకమైనవారు, నాకు ఎలా బతకాలో నేర్పించారు.. లవ్ యూ నాన్న.... హ్యాపీ ఫాదర్స్ డే.
- మా భవిష్యత్ కోసం నువ్వు చిందించిన ప్రతి చెమట చుక్క రుణం తీర్చుకుంటాను, నువ్వు నాకు భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన బహుమతి. అందుకు ఆ దేవుడికి కృతజ్ఞతలు.. నాన్న నేను నీకు మంచి పేరు తీసుకొస్తాను.. పితృ దినోత్సవ శుభాకాంక్షలు..
- మీ ఫేవరెట్ హీరో ఎవరు అని ఎవరు అడిగినా నా జీవితంలో నేను చూసిన సూపర్ హీరో మా నాన్నే అని చెబుతాను.. నాన్న, నా కోసం మీ జీవితాన్ని ఖర్చు చేసినందుకు మీకు కృతజ్ఞతలు.. ఫాదర్స్ డే శుభాకాంక్షలు
- దేశాన్ని రక్షించే సైనికుడిలా మమ్మల్ని రక్షించే యోధుడివి, నాకు మీరే బెస్ట్ ఫ్రెండ్... హ్యాపీ ఫాదర్స్ డే
- తల్లి ప్రేమతో కూడిన ఒడిని అందిస్తే.. తండ్రి రక్షణతో కూడిన భుజాన్ని ఇస్తాడు..



- పిల్లల భవిష్యత్ కోసం జీవితాన్నే ఖర్చు చేసే గొప్ప వ్యక్తిత్వం తండ్రిది. మీరు లేని మా జీవితాలు శూన్యం.. హ్యాపీ ఫాదర్స్ డే.
- ఒక తండ్రి కూతురి చేతిని కొన్నేళ్లు మాత్రమే పట్టుకుంటాడు.. కానీ ఆమె హృదయంలో తండ్రి ఇచ్చిన ధైర్యం జీవితాంతం ఉంటుంది..
- ప్రియమైన నాన్న.. నా జీవితంలో ఎందరు పరిచయం అవుతారో.. ఎక్కడికి వెళ్తానో నాకు తెలియదు.. కానీ నా జీవితంలో మొదటి వ్యక్తివి ఎప్పుడూ నువ్వే.. హ్యాపీ ఫాదర్స్ డే
- ప్రియమైన నాన్న మీరు ప్రపంచంలో ఒక్కరే కావొచ్చు.. కానీ నాకు మాత్రం మీరే ప్రపంచం..
- నాన్నగారూ... మీ శ్రమ, త్యాగం, బాధ వల్లనే నేను సంతోషంగా, ప్రశాంతంగా జీవిస్తున్నాను.. మీకు ధన్యవాదాలు చెప్పడం అనేది చాలా చిన్న పదం.. హ్యాపీ ఫాదర్స్ డే
- ఈ క్షణంలో నా ఆనందానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో కారణం నువ్వే నాన్న.. ఫాదర్స్ డే శుభాకాంక్షలు
- నా జీవితంలో అత్యుత్తమ రోజు మీరు మీ అరచేతులలో మొదటిసారి నన్ను ఎత్తుకుని నా నుదిటిపై ముద్దు పెట్టిన రోజు... హ్యాపీ ఫాథర్స్ డే
- పిల్లల భవిష్యత్ బాగుండాలని తమ జీవితాలను ఖర్చు చేస్తున్న తల్లిదండ్రుల కు ఫాదర్స్ డే శుభాకాంక్షలు

# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 16.

త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ అని చెప్పారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# కొల్లాపూర్ లో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భీరం

కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన కాశీనాథ్ కొద్ది రోజుల క్రితం గుండె పోటు తో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ధర్యం కల్పించారు అలాగే నియోజకవర్గ పరిధిలోని పలు కుటుంబాలను పరామర్శించి కార్యకర్తలను కలవడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అవినీతిని బయటపెట్టి మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భవిష్యత్తు మనదేనని ఆయన తెలిపారు ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు ,గ్రామ ప్రజలు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్.

- సన్మానించిన యూనిట్ అధికారులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16: ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది ఆదివాసి యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ అన్నారు.

శనివారం రాత్రి ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ ఉత్తర్వులు రాగానే యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, నా శక్తి మేర గిరిజన సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా ,వైద్యం గిరిజన కుటుంబాలకు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం , అటవీక హక్కు పట్టాలు, ట్రైకర్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటారు సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని, అలాగే గోదావరి వరదల సమయంలో వరద తాకిడికి గురి అయ్యే ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు మరియు నా హయాం లోనే ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న పాలకవర్గ సమావేశము, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పగడ్బందీగా నిర్వహించానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్



గా వెళ్లిన గిరిజనుల సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచిపోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయవలసిన పనులు ఇంకా మిగిలి ఉన్నవని తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. నా యొక్క విధులు సక్రమంగా నిర్వహించడానికి నాకు సహకరించిన యూనిటీ అధికారులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

అనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ ను చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడీఎం హెచ్ ఓ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటిడిఓ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ సత్యనారాయణకు సన్మానం



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 16,
ఇల్లెందుకు నూతనంగా సిఐ బాధ్యతలు చేపట్టిన బత్తుల సత్యనారాయణ ను ఆదివారం ఇల్లెందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో క్లబ్ లో గల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల శాలువతో సీఐను సన్మానించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని శాంతిభద్రతల గురించి జర్నలిస్టులను అడిగి తెలుసుకున్నారు శాంతి భద్రతల సంరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు రాజకీయ నేతలు జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి సహాయ కార్యదర్శి జవహర బీ తో పాటు కోశాధికారి శివ, దొడ్డ రాజు, శశి రవి, వెంకటేష్ దితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజే మానవత్వాన్ని చాటుకున్న భద్రాద్రి కలెక్టర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక క్రాస్ రోడ్డు వద్ద ఆటో,ద్విచక్ర వాహనం ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ, ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అటుగా వెళుతున్న నూతన కలెక్టర్ తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులను దగ్గరుండి ఆసుపత్రికి పంపించారు. నూతన కలెక్టర్ గా విధులకు హాజరైన వెంటనే కలెక్టర్ మానవత దృక్పథాన్ని చాటుకున్నారు.

# దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం.

సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 16: దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో రెండు రోజుల పాటు కొనసాగిన సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నాడు యూపిఏ హయాంలో వామపక్షాల మద్దతు ఉండడం వల్లనే నాడు ఉపాధి హామీ, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసికొని వచ్చారని అన్నారు. దేశంలో గడిచిన పదేళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏ ఒక్కటీ కూడా ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. దేశ ప్రజల సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు, బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నం చేసిందని, రాముని పేరుతో రాజకీయాలు నెరిపిందని అన్నారు. అయినప్పటికీ దేశ ప్రజలు గత లోక్ సభ ఎన్నికలలో మోడీ మత రాజకీయాలను తిరస్కరించి గుణపాఠం చెప్పారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు బీజేపీ మత రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని కోరారు. శిక్షణా తరగతుల ద్వారా పొందిన చైతన్యంతో సీపీఐ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ ముగింపు కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా ఆదరి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ధర్మల రామ్మూర్తి, బట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన రాజకీయ శిక్షణా తరగతులు

రెండు రోజుల పాటు జరిగిన సీపీఐ జిల్లా శిక్షణా తరగతులు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. రెండవ రోజు శిక్షణా తరగతులలో భారత రాజ్యాంగం- లౌకిక వాద పరిరక్షణ పై రిటైర్డ్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ బోధించగా, కులం, మతం - మతోన్మాదంపై ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ బోధించారు.

## ఇన్చార్జి ప్రాజెక్టు అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఇన్చార్జి ప్రాజెక్టు అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బాధ్యతలు స్వీకరించారు.

ఆదివారం మధ్యాహ్నం పిఓ ఛాంబర్ లో ఇన్చార్జి ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 2016 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన నేను సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశానని, అర్బన్ ప్లానింగ్ లో మాస్టర్ డిగ్రీ పొందానని పూణే ముంబైలో ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పాటు పనిచేశానని తొలిసారి సంగారెడ్డి ట్రైని కలెక్టర్గా ఉద్యోగంలో చేరానని, అనంతరం ఏడాది పాటు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించాలని, 2021 సెప్టెంబర్ మూడవ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించానని ఆయన అన్నారు. నా యొక్క తండ్రి విశ్వనాథ పాటిల్ ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యారని నా యొక్క తల్లి రత్నమాల మరియు నా శ్రీమతి పాటిల్ శారద గృహిణిలు అని నాకు ఒక కుమారుడు రాఘవ ఉన్నాడని ఆయన అన్నారు. భద్రాచలం ఇన్చార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా ఆదివారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

ఐటీడీఏ ఇన్చార్జి పిఒగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన జితేష్ వి పాటిల్ ను ఆర్డీవో దామోదర్ రావు ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో ని ఆదివాసి గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పనిచేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని, ముఖ్యంగా విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ,ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిటీ అధికారులు సిబ్బంది విధుల పట్ల మాత్రం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇన్చార్జి పి ఓ గా వీధులలో జాయిన్ అయిన పిఓ కు భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, యూనిట్ అధికారులు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డి ఆర్ డి ఓ విద్యాచందన డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఎస్ ఓ సురేష్ బాబు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ఏ టి డి వో నర్సింగ్ రావు డిఎస్ఓ ప్రభాకర్ రావు జేడీఎం హరికృష్ణ టి ఏ శ్రీనివాస్ మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ క్రై ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ను ఘనంగా ప్రారంభించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురుకుంట్ల అరవింద్ శర్మ



సీకే న్యూస్ ప్రతినిధి: (రాజ్ కుమార్) జూన్,17 ఆర్కే పురం డివిజన్ కొత్తపేట్ గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఫస్ట్ క్రై ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ను ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురుకుంట్ల అరవింద్ శర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . వారు మాట్లాడుతూ ఆర్.కె.పురం డివిజన్ ప్రజలు ప్రీ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రోపరేటర్ ప్రమోద్ కుమార్, శరత్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, దుర్గా ,కీర్తి, పావని తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కార్యాలయం నందు పదవీ విరమణ పొందిన రాళ్ల బండి బాలాజీ రాజు.

సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచల పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ఆహ్వానించారు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,శ్రీరంగం శ్రీనివాసరావు ( శ్రీ శ్రీ) వర్ధంతి సందర్భంగా భద్రాచలంలో యుటిఎఫ్ కార్యాలయం నందు పదవీ విరమణ పొందిన రాళ్ల బండి బాలాజీ రాజు సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచల పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ని ఆహ్వానించిన తెలంగాణ సాహితి ... . వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ లాంటి మహానుభావుడు ద్వారా ఎంతోమంది కొన్ని లక్షలాదిమంది వారి అడుగుజాడల్లో నడిచి ఈ రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో కవులు కళాకారులుగా ఎదిగారని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఇంకా రాబోవు తరాల వారు కూడా కవి సమ్మేళనాలు నిర్వహించి రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు ఇటువంటి వారి జన్మదిన మరియు వర్ధంతిలు నిర్వహించుకోవడం వారికి ఇచ్చేటువంటి ఘనమైన నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి భద్రాచలం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తాతోలు దుర్గాచారి కార్యదర్శి నాగలక్ష్మి ప్రసంగిస్తూ తెలంగాణ సాహితిని భవిష్యత్తు లో మీ అందరి సూచనల మేరకు ముందుకు తీసుకుని వెళ్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాళ్ల బండి బాలాజీ రాజు.. సోంపాక సీత.. మరియు అధిక సంఖ్యలో సింగర్ లు.. కవులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న తుని కాకు బోనస్ చెల్లించాలి.

- పోడు పట్టా రాని భూములకు పోడుపట్టాలు అందించాలి
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డా,, మీడియం బాబురావు డిమాండ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,భద్రాచలంలో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం సోయం జోగారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబు రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తునక బోనస్, మరియు పోటు భూములు పట్టాలు రానివారికి త్వరగా మంజూరు చేయాలని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి వతునికాకు బోనస్ కొంత తమందికి మాత్రమే పరిమితం అయిందని గుర్తు చేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని గ్రామాలలో పోడు భూములు సర్వే చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు, ఏజెన్సీలో విద్యా వైద్యం మెరుగైన సదుపాయం కల్పించాలని అన్ని గ్రామాల్లో విద్య నూతన భవనాలు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా పనులు ప్రారంభించి విద్యా సంవత్సరంలో ఆటంకాలు జరగకుండా ఉండాలని అన్నారు, గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించి ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి అన్ని గ్రామాల రక్తపరీక్ష నమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు, ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా కారం పుల్లయ్య నీ, జిల్లా అధ్యక్షులు గా గౌరీ నాగేశ్వరరావు ను, జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగా, మరో రాష్ట్ర కమిటీ సభ్యులు మడివి రమేష్, జిల్లా కోశాధికారి సోయం జోగారావు, సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, ఉపాధ్యక్షులు ఉపాయం నరసింహారావు, మడకం గోవింద్, కారం నరేష్, మడకం సతీష్, పెనుబలి నానారావు, పూనెం నరసింహారావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు,

## సింగరేణి ఉద్యోగి జయరాజు వృద్ధులకు బియ్యం నిత్యవసర వస్తువులు పండ్లు పంపిణీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగం ఉద్యోగి బండారి జయరాజు (జమేదార్) తన తండ్రి వీరాస్వామి జ్ఞాపకార్థం ఆదివారం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50 కిలోల బియ్యాన్ని నిత్యవసర వస్తువులను వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి) మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త సిల్వేరు గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ తమ ఇంట్లో ఏ శుభ కార్యమైనా ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అనాధ విద్యార్థి విద్యార్థులకు ఎంతగానో ఆదుకుంటున్న జయరాజు గారిని వారి కుటుంబ సభ్యులను ఆయన ఎంతగానో ప్రశంసించారు, 30 మందికి పైగా వృద్ధులను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటున్న వృద్ధాశ్రమం నిర్వాహకులను ఆయన అభినందించారు, ఈ కార్యక్రమంలో జయరాజు, వారి కుటుంబ సభ్యులు జ్యోతి, తనూజ ,మైతిలి, సింగరేణి సేవా సమితి యస్ డి నా సర్ పాషా, భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండి అమీనుద్దీన్, సిహెచ్ వెంకటేశ్వర్లరావు, ఈ అశోక్ కుమార్ , వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎస్.కె మె హారాజ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు బక్రీద్ సరుకుల పంపిణీ



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్ 16:చౌటుప్పల్ మున్సిపాలిటీ 11 వార్డులో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మసనం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు మైనార్టీ సోదరుల బక్రీద్ పండుగ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చిక్క నరసింహ పాల్గొని వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మొట్టమొదటి సర్పంచ్ అయినటువంటి మసనం లక్ష్మయ్య వారి మనవడు మసనం శ్రీనివాస్ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం మసనం శ్రీను మాట్లాడుతూ మా తాత అయినటువంటి మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు బక్రీద్ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు మునుముందు ఎన్నో సేవలు చేసి మా తాత పేరు చిరాస్థాయిగా ఉండేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,కోడి కృష్ణ, ఫౌండేషన్ సభ్యులైనటువంటి మసనం సబితా, మసనం మమత, మసనం వేణు, గుండు తిరుమలేష్, శ్రీకాంత్, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,భద్రాచలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు నిర్వహించారు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకూ సేవలలో భాగంగా భద్రాచలం రామాలయంలో శ్రీరామ కోటి లేఖన వేదికను ముఖ్య అతిథి వాలేటి శ్రీనివాస గుప్త ప్రారంభించారు. అనంతరం స్థానిక శ్రీ సరస్వతి శిషు మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ కో ఆర్డినేటర్ బండారు నరసింహ రావు, ఆర్ సి విశ్వనాథ్ గుప్తా, జెడ్ సి రేపాక శ్రీనివాస్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, కార్యదర్శి అద్దంకి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## "ఉపా "కింద అరుంధతి రాయ్ ని ప్రాసిక్యూషన్ ను అనుమతించడాన్ని ఖండించండి :సాధినేని. వెంకటేశ్వరరావు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 16,ఉపా కింద ప్రముఖ రచయిత అరుంధతి రాయ్ ని ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టెంట్ గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. 14 సంవత్సరాల క్రితం నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో కూడిన చర్య మాత్రమే!ఐపీసీ లోని 124 బి,153ఏ, 153బి,504,505,13, ఉపా వంటి తీవ్రమైన సెక్షన్ కింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తే వారిని అణిచివేయాలని బిజెపి ప్రభుత్వం భావిస్తుంది. ప్రాసిక్యూషన్కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. అలాగే ప్రముఖ విద్యావేత్త షేక్ షౌకత్ హుస్సేన్ ను 14 ఏళ్ల నాటి కేసులో ఉపా చట్టం కింద ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇవ్వడాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతికార చర్యగా దీన్ని ప్రజలు గుర్తించాలని పార్టీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజలు,ప్రజాస్వామిక వాదులందరూ పెద్ద ఎత్తున కదిలి ఉద్యమించాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

# జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి**




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,బక్రీద్ పండుగను జిల్లా ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు,దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా 07 చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు.జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు.మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మకూడదని తెలియజేశారు. ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ – 100కు ఫోన్ చేసి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని కోరారు.ఎవరైనా మత విద్వేషాల ను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైరా నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు- మాజీ ఎమ్మెల్యే%డ% బానోత్ మదన్ లాల్



సి కే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ బక్రీద్ పండుగను పురస్కరించుకుని వైరా నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మాట్లాడుతూ, త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను వైరా నియోజకవర్గ ముస్లిం సోదరీ సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన త్యాగం రోజున విభేదాలు తొలగి వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈబక్రీద్ పర్వదినం రోజున కరుణ, సోదర భావం సాత్యాగం పెంపొందిస్తుందని అన్నారు.. ముస్లింల ఆరాధ్య దైవం అల్లా యొక్క ప్రేమ ఆశీర్వాదాలు అందరి పై ఉండి అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు..

## 1980,1981 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 16
1980,1981. టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మడికొండ మా ఫంక్షన్ హాల్ లో విద్యను బోధించిన అధ్యాపకుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెంగళ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి సుమారుగా విద్యార్థిని విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు .అధ్యాపకులు వెంకటేశ్వర్లు , నాగభూషణం , జోగా రెడ్డి , ఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్, ఉమా మహేశ్వరం, కొమురయ్య , బొందయ్య , పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్ ఎల్లయ్య , మాట్లాడుతూ 44 సంవత్సరముల విద్యార్థులు ఈరోజు మా స్థాయికి వచ్చి ఉన్నారు అయినప్పటికిని మీకెంతో ఓపికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని విద్యార్థులను కొనియాడారు ఈరోజు చూసినట్లయితే మాతోపాటు ఎన్నెన్నో ఉద్యోగ రీత్యా మీరు అనుభవిస్తున్నారు. మీరు సుమారుగా 58, 60 సంవత్సరముల వాళ్లు ఉన్నారు మీరు మా అంతటి వాళ్లు అయ్యారు . మమ్ములను పిలిచి ఇంత ఘన సత్కార్యం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి రోజులు మరెన్నో రావాలని నేను ఆశిస్తున్నాను, అలాగే నాగభూషణం సార్ మాట్లాడుతూ, మీరు మొదటగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి పెద్దలు చెప్పేవారు ఆరోగ్యమే మహా భాగ్యమని దానిని మించినది ఆస్తి ఇంకొకటి లేదు కాబట్టి మీరు ఒక స్టేజికి వచ్చారు ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని హిత బోధ చేశారు. విద్యార్థులు విద్యార్థి దశను గుర్తు చేసుకుని అర్థవంతంగా పాట ల ద్వారా వారి ఉద్దేశాన్ని తెలియజేశారు .అనంతరం మెమోంటో లు అధ్యాపకులచే పూర్వ విద్యార్థులు అందుకోవడం జరిగింది. తదనంతరం గ్రూప్ ఫోటోతో మీటింగ్ పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు.

# ఈ ప్రాంత ప్రజల సహకారం మరువలేనిది ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్...

## కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న పిఓ ప్రతిక్ జైన్ కి ఘన వీడ్కోలు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,
ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది ఆదివాసి యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ అన్నారు.
శనివారం రాత్రి ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ ఉత్తర్వులు రాగానే యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, నా శక్తి మేర గిరిజన సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా ,వైద్యం గిరిజన కుటుంబాలకు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం , అటవీక హక్కు పట్టాలు, ట్రైకర్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటారు సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని, అలాగే గోదావరి వరదల సమయంలో వరద తాకిడికి గురి అయ్యే ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు మరియు నా హయాంలో నే ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న పాలకవర్గ సమావేశము, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పగడ్బందీగా నిర్వహించానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధి కి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్ గా వెళ్లిన గిరిజనుల సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచిపోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయవలసిన పనులు ఇంకా మిగిలి ఉన్నవని తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. నా యొక్క విధులు సక్రమంగా నిర్వహించడానికి నాకు సహకరించిన యూనిటీ అధికారులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళుతున్న ప్రతిక్ జైన్ ను చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడీఎం హెచ్ ఓ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటిడిఓ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నక్షత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న "గాదెల సుధారాణి"



● కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజేష్ గౌడ్ ఆహ్వానం మేరకు ఆదివారం శ్రీ నక్షత్ర హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి. అనంతరం ఆమె నూతన హాస్పిటల్ మొత్తం కలియ తిరిగి కాసేపు సరదాగా గడపడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ పేషెంట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి హాస్పిటల్ అభివృద్ధి మార్గం వైపు ప్రయాణించాలనీ కోరుతున్నానని ఆమె తెలిపారు అలాగే శ్రీ నక్షత్ర హాస్పిటల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

# పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్ :కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కోడేర్ మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి భానుమూర్తి కుమార్తెలు నిత్య శ్రీ ,లహరి ల పుట్టు చీర వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అనంతరం ఆయన గ్రామ కార్యకర్తలతో సరదాగా గడిపి పలు అంశాలపై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తిప్పారం పార్వతమ్మ దశదినకర్మలో పాల్గొన్న జర్నలిస్టులు....



సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 16,సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం లోని రాంసాగర్ గ్రామంలో టి ఆర్ 9 టీవీ రిపోటర్ తిప్పారం కనకయ్య అమ్మ పార్వతమ్మ దశదిన ఘనంగా వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు మరియు బంధువులు స్నేహితులుఘనంగా నిర్వహించారు. పార్వతమ్మ భౌతికంగా మా నుండి బౌతికంగా దూరం అయిన నీ మధుర గ్యాపకాలు ఎల్లప్పుడూ మా హృదయాల్లో పదిలంగా నిలిచి ఉంటాయి. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో టి ఆర్9 సి. ఎం. డి. తుర్పు. రమేష్, భైరి.విశ్వనాథం, శ్రీనివాస్, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు , తిప్పారం కనకయ్య మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన జర్నలిస్టులు

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావులి...



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :వారితోపాటు....ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు %వీఎ%. షానూర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జి సతీష్, ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి గంగాధరి, రాజాపేట కోశాధికారి కనుకుంట్ల శేఖర్, జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



:సి కే న్యూస్ (సంపత్) జూన్ 16:1996–97 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమన్ని ఘనంగా జరుపుకున్నారు.భువనగిరిలో గల వివేరా హెూటల్లో 1996–97 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులతో గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తి రెడ్డి సుధాకర్ రెడ్డి మనోహర్ హుస్సేన్ రాజా రాములు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు**



సి కే న్యూస్ (సంపత్) జూన్ 16 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రోజు రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి పండుగ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భువనగిరి నియోజకవర్గం ప్రజలకు సుఖశాంతులతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం,ఎంపీటీసీ పాశం శివానంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు- భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 16,ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ అన్నారు. ఆదివారం స్థానిక ఏ ఎస్ పి కార్యాలయంలో బక్రీద్ పండుగ సందర్భంగా మత పెద్దలతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..... భద్రాచలం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, హిందు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు...

# గిరిజనుల పై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి...

- గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలి....
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**సికె న్యూస్ ప్రతినిధి కొణిజర్ల** ,రాష్ట్రంలో గిరిజనుల పై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల పరిధిలో మేకలకుంటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనర్ గిరిజన బాలికలు అత్యాచారాలు మానభంగాలు జరుగుతున్నాయని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ విద్య , మౌలికమైన సమస్యలు పరిష్కరించి తగిన స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను నియమించి అభివృద్ధి పరచాలని, వ్యవసాయ సీజన్ లో పోడు రైతులపై అటవీ శాఖ అధికారుల దాడులు పెరిగిపోయి, చివరకు గిరిజన పొడర్ రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణలో దాపరించిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అటవీ శాఖ అధికారులు దాడులు దౌర్జన్యలను నిలుపుదల చేసి గిరిజలకు అండగా నిలబడి సాగులో ఉన్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. భవిష్యత్ గిరిజన హక్కుల కోసం పోరాటాల రూపకల్పన కొరకు ఈనెల 21 ,22 వైరాలో గిరిజన సంఘ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వాటిని జయప్రదం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ సంఘం కొణిజర్ల మండల మండల అధ్యక్షులు తేజావత్ కృష్ణ కాంత్ నాయక్,తేజవత్ అశోక్ నాయక్,బావ్ సింగ్, హేమంత్ నాయక్ నాగరాజు నాయక్ వెంకటేష్, తావుర్య నాయక్ లక్ష్మణ్, అశోక్,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఆదివాసీ జేఏసీ అడ్ - హాక్ కమిటీ ఎన్నిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూన్ 16,**తోగ్గూడెం సమ్మక్క సారలమ్మ గుడి ప్రాంగణంలో స్థానిక ఆదివాసి సంఘాలు ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క సమావేశం కూ హాజరైన నాయకులు వివిధ ఆదివాసీ సమస్యల పై చర్చించారు. అందులో ముఖ్యంగా.. ఆదివాసీ మహిళలు మరియు ఉద్యోగుల సంరక్షణ కోసం కార్యాలయాలలో మహిళల వేధింపులకు రక్షణగా కమిటీలు వేయాల్సి వున్న, వేయకపోవడం వల్లన అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆదివాసీ ఉప తెగల విద్యా అవకాశాల కల్పన కొరకు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించాల్సి వుందని, ఇండస్ట్రియల్ యాక్ట్ ప్రకారం స్థానిక ఆదివాసులకు శిక్షణ ఇచ్చి 100% ఉద్యోగ కల్పన అన్ని విభాగాలలో కల్పించాలని. సమతా జడ్జిమెంట్ ప్రకారం లాభాలలో 25% వాటా నూ స్థానికంగా ఖర్చు చేయడంతో పాటు, స్థానిక పరిశ్రమలో కాంట్రాక్టు పనులు ఆదివాసులకు కేటాయించాలని, ఆదివాసీ తెగల సంక్షేమం కొరకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, నీళ్లు సందు పాయం లేని ఆదివాసీ రైతులకు పీఎం యోజన స్కీమ్ కింద సోలార్ పంప్స్ సెట్ల నూ మంజూరు చేయాలని, భూ ఆక్రమణ నిరోధం కొరకు మరియు అక్రమ నిర్మాణాల నిలుపుదల చేయడం కోరకు, చట్టాల పటిష్ట అమలు కోరకు అధికారుల చోరువ చూపాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవంనూ ఘనంగా ఐక్యంగా ఆదివాసీ గ్రామాల్లో, మండల కేంద్రాల్లో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నీ ఎన్నుకున్నారు.కమిటీ వివరాలు:

అధ్యక్షులు: సోడే రవికుమార్ దొర

ఉపాధ్యక్షులు: ఇర్ప రవికుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, పూణెం రమేష్, ప్రధాన కార్యదర్శి: వాగబోయిన శ్రీను, సహాయ కార్యదర్శి: పాయం నాగరాజు, కారం నరసింహారావు. కార్యదర్శి: పూణెం నాగరాజు కోశాధికారి: జోగ సురేంద్ర ప్రసాద్

సభ్యులు: బండారి కృష్ణ, కోండ్రు ప్రశాంత్, ఏనిక విజయ కుమారి, వాడే సీతారాములు. మహిళ కార్యదర్శి: కాయం తిరుపతమ్మ , ప్రచార కార్యదర్శి: వజ్జ జ్యోతిబసు

గౌరవ సలహాదారులు : కురుసం నాగేశ్వరరావు, చీమల సత్యం, కొమరం అనిల్, ఊకే ముద్ద రాజు, కనితి రాంబాబు, సోడే వెంకటేశ్వర్లు, లతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి తదితర సభ్యులు హాజరైనారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 16:**గుండాల మండలంలోని సుద్దాల జడ్పిహెచ్ఎస్ లో 2007 మరియు 2008 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం విందు ఆరగించి బై బై చెప్పుకుంటూ ఇండ్లలోకి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాధవి లత, జగన్, జయశ్రీ, కృష్ణ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## థి ఐ స్కూల్ ను ఘనంగా ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి




**సి కె న్యూస్ ప్రతినిధి: (రాజ్ కుమార్) జూన్, 17:** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని కామినేని హాస్పిటల్ ఫ్లైఓవర్ పక్కన ది ఐ స్కూల్ ను ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రామిరెడ్డి , పన్యాల జైపాల్ రెడ్డి, స్కూల్ నిర్వాహకులు శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజా సేవకుడిగా పని చేస్తా...

**సి కె న్యూస్ ప్రతినిధి:**మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన శుభ సందర్భంగా హయత్ నగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని ఎస్.వి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు సమావేశంలో ముఖ్య అతిథులుగా ఈటెల రాజేందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. అఖండ భారీ మెజారిటీతో తనను పార్లమెంటుకు పంపడంలో భాగస్వామ్యులైన హయత్ నగర్ ప్రజానీకానికి, గెలుపే లక్ష్యంగా పనిచేసిన హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నాయకుడిలా కాదు ప్రజా సేవకుడిగా పని చేస్తా అని ఈటల రాజేందర్ అన్నారు. తనకున్న అనుభవంతో మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్ ను తెలంగాణ రాష్టానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై కొట్లాడాననికైనా, సిద్ధమని వారు తెలుపుతూ, హయత్ నగర్ డివిజన్ లోని ప్రతి కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ద్వారా తనకు సమాచారం ఇవ్వవలసిందిగా కాలనీ వాసులకు వారు తెలిపారు. హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా ఈ సమావేశానికి విచ్చేసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపీ గా ఈటల రాజేందర్ కి అత్యంత భారీ మెజారిటీ ఇచ్చిన సందర్భంగా వారు హయత్ నగర్ వాసులందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ సహాయంతో హయత్ నగర్ డివిజన్ ను మరింత శరవేగంగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని సభాముఖంగా వారు కాలనీ వాసులకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్బీనగర్ కన్వీనర్ కోట రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవింద చారి, నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కుమ్మర సంఘం కమిటీ ఎన్నిక...

- అధ్యక్షునిగా కొండాపురం శ్రావణ్ కుమార్..



**ఇబ్రహీంపట్నం, సి కె న్యూస్ ప్రతినిధి:**రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరన్న, శంకరన్న, ఆడాల గణేష్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆడాల గణేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నూతన కుమ్మర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొని నియోజకవర్గ అధ్యక్షుని సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షుడిగా కొండాపురం శ్రావణ్ కుమార్ ఎన్నికైనారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్మరుల సమస్యల పరిష్కారానికై శ్రమిస్తానని నాపై నమ్మకంతో బాధ్యతగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి కుమార సంఘాలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల పాండు, ఏరుకొండ రాములు, సంఘం కృష్ణ, డాక్టర్ జయప్రకాష్ ,డాక్టర్ శంకర్ నియోజకవర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ




**ఖమ్మం సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలో గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ నందు 105 మంది దివ్యాంగులకు ఏకం యూఎస్ఏ సంస్థ వారి ఆర్థిక సహాయంతో ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయడం జరిగింది . ముఖ్య అతిథులుగా వికాస్ తరంగణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం చైర్మన్ మల్లాది వాసుదేవ్, సెక్రెటరీ సాంబశివరావు,క్లబ్ అధ్యక్షులు ఎన్.రవీంద్రనాథ్,సర్వీస్ కో - ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు,అసిస్టెంట్ గవర్నర్ పి.భూషన్ రావు,క్లబ్ సెక్రెటరీ హరి శ్రీనివాస్,సభ్యులు మేకల బిక్షమయ్య,సుధాకర్,రామకృష్ణ తదితరులను అభినందించి కొనియాడారు.ఈ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉచితంగా కృత్రిమ పాదాలను అందించడం చాలా సంతోషంగా ఉందని ముందు ముందు ఈ సంస్థ ద్వారా ఇంకెంతో మందికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

సిఐ విష్ణువర్ధన్ రెడ్డి...



**మాడ్గుల సి కె న్యూస్ ప్రతినిధి:** ఆదివారం తెల్లవారు జామున 06.00 గంటల సమయంలో మాడ్గుల్ పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది ఇర్విన్ గ్రామ చివరలో గిరికొత్తపల్లి గ్రామము వైపు నుండి ఇర్విన్ వైపుకు అనుమానాస్పదంగా వచ్చిన ట్రాక్టర్ ను ఆపి ట్రాక్టర్ ను చెక్ చేయగా దాని నెంబర్ ఏపీ 22 జె 2869, ట్రాలీ నెంబర్ ఏపీ 22 జె 2870 గల ట్రాక్టర్ ఎటువంటి పరిమితులు లేకుండ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అట్టి ట్రాక్టర్ డ్రైవరు అదే గ్రామానికి చెందిన ఒగ్గు ఆనంద్ ను విచారించగా ట్రాక్టర్ ఓనర్ అయిన అదే గ్రామానికి చెందిన పగడాల రవి అని చెప్పడం వల్లనే అట్టి ఇసుకను ఎటువంటి పరిమితులు లేకపోయినా కూడ ఇర్విన్ వాగు నుండి అక్రమంగా తరలిస్తున్నానని చెప్పటంతో పోలీస్ వారు అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవరు, యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## ఈ మార్పు ప్రజలు ఆశించిందేనా?

'ఒక అమ్మాయి తన తల్లిదండ్రుల వద్ద ఉన్నంత కాలం స్వేచ్ఛగా, పెద్దగా బరువు బాధ్యతలు లేకుండా ఉంటుంది. అయితే వివాహం చేసుకుని మరో ఇంట్లో అడుగు పెట్టాక అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఉండవలసి వస్తుంది. అన్నింటినీ ఆకళింపు చేసుకుని తన బాధ్యతలేమిటో అర్థం చేసుకోవల్సి ఉంటుంది. మన వెంకయ్యనాయుడు కూడా ఇప్పటి వరకూ పార్లమెంట్ సభ్యుడుగా, కేంద్రమంత్రిగా అనేక పదవులు నిర్వహించారు. ఉభయ సభల్లోనూ, ఇతర సమావేశాల్లోనూ అనర్గళంగా మాట్లాడారు. కాని ఇప్పుడు ఆయన ఉపరాష్ట్రపతి. అది ఒక రాజ్యాంగ హెూదా. రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. కనుక ఆయన కూడా పుట్టింటి నుంచి మెట్టినింటికి వచ్చినట్లు కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారవలసి ఉంటుంది. అది ఆయనకు తెలుసు' అని 2017 ఆగస్టు మొదటి వారంలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడును పార్టీ ఎంపీల సమావేశంలో అభినందిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నప్పుడు హాజరైనవారందరూ నవ్వుల వర్షం కురిపించారు. 'మోదీ ఎంత సహజమైన ఉదాహరణనిచ్చారు!' అని ఒకరిద్దరు వ్యాఖ్యానించారు.

2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 2014 నుంచి ఇప్పటి వరకూ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ కూడా ఇప్పుడు ఒక కొత్త వాతావరణంలోకి అడుగుపెట్టారు. ఇప్పటి వరకూ ఆయన సారథ్యంలో బీజేపీ ఎన్నిసార్లు పోటీ చేసినా అన్నిసార్లు అత్యధిక మెజారిటీ సాధించింది. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నా, 10 సంవత్సరాలు దేశ ప్రధానమంత్రిగా ఉన్నా ఎప్పుడూ ఇతర పార్టీల బలంపై ఆధారపడవలసిన అవసరం ఆయనకు రాలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు పూర్తి మెజారిటీ వచ్చినా, ఆయన స్వంత పార్టీ బీజేపీకి పూర్తి సంఖ్యాబలం రాలేదు. ఎన్నికలకు ముందే ఒక కూటమిగా ఏర్పడిన ఎన్డీఏకు సారథిగా కూడా మోదీయే ఉన్నందువల్ల ఆయన నాయకత్వానికి వచ్చిన ఢోకా ఏమీ లేదు కాని ఒక రకంగా గత 23 సంవత్సరాల ఆయన అనుభవంతో పోలిస్తే ఇప్పుడు ఆయన నిర్వహించేది కొత్త సంసారమే అని చెప్పక తప్పదు. ఎందుకంటే గతంలో మోదీ ఎప్పుడూ సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించలేదు.

అయితే 1999%–%2004 మధ్య అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో బీజేపీ ఏర్పర్చిన సంకీర్ణ ప్రభుత్వానికీ, ఇప్పుడు మోదీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన సంకీర్ణ ప్రభుత్వానికీ కొన్ని పోలికలు ఉన్నాయి. నిజానికి అప్పుడు ఎన్డీఏ ఇప్పటి ఎన్డీఏ కంటే ఆరు సీట్లు ఎక్కువ సాధించింది. కాంగ్రెస్ ప్రధానుల తర్వాత అయిదేళ్లు పాలించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా గుర్తింపు పొందిన వాజపేయి సారథ్యంలో నాడు ఎన్డీఏకు 299 సీట్లు రాగా ఇప్పుడు మోదీ సారథ్యంలోని ఎన్డీఏకు 293 సీట్లు లభించాయి. నాడు కూడా కాంగ్రెస్ కేవలం 112 సీట్లతో చాలా బలహీనంగా ఉండేది. 1999లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సంఖ్యాబలం 134 మాత్రమే. ఇప్పుడు 232 సీట్లు సాధించిన ఇండియా కూటమి కంటే ఈ బలం ఎంతో తక్కువ. బీజేపీకి రెండుసార్లు మెజారిటీ సాధించి పెట్టి పదేళ్లు ప్రభుత్వాన్ని తిరుగులేకుండా నిర్వహించిన మోదీ ఇప్పటికే చరిత్రలో నిలిచిపోయారు. అయితే ఒక సంకీర్ణ ప్రభుత్వానికి సారథిగా అయిదేళ్లు పాలనను నిర్వహించిన పీవీ, వాజపేయి, పదేళ్ల పాటు యూపీఏ ప్రభుత్వాన్ని నిర్వహించిన మన్మోహన్ సింగ్ కూడా చరిత్రలో నిలిచిపోయిన నాయకులే. జాతీయ స్థాయిలో మెజారిటీ సంఖ్యాబలంతో ప్రభుత్వాన్ని పదేళ్లు నిర్వహించిన వ్యక్తే సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించవలసి వచ్చిన ఉదంతాలు భారతదేశంలో లేవు. అయినప్పటికీ మోదీ ఈ బాధ్యతను అవలీలగా నిర్వహిస్తారన్న విషయంలో అనుమానాలు అక్కరలేదు. అందుకు అనేక కారణాలున్నాయి. ఒకటి, ఎన్డీఏలో బీజేపీ ఇప్పుడు 240 సీట్లు సాధించిన బలమైన పక్షం. కేవలం 32 సీట్లు అదనంగా ఉంటే చాలు ఆయన మెజారిటీకీ ఢోకా ఉండదు. పైపెచ్చు వాజపేయి లాగా ఆయనకు ఎన్డీఏలో బలమైన మద్దతు ఉన్నది. అప్పుడు 29 సీట్లతో మెజారిటీ మిత్రపక్షంగా తెలుగుదేశం, ఆ తర్వాత 20 సీట్లతో జేడీ (యు), డీఎంకే వంటి ఇతర పార్టీలు మద్దతు నిచ్చినందువల్ల వాజపేయి అయిదేళ్లు తనదైన శైలిలో పాలనను నిర్వహించారు. ఇప్పుడు కూడా తెలుగుదేశం, జనతాదళ్ (యు)తో పాటు ఇతర పార్టీలు మోదీకి ఎన్నికల ముందే మద్దతు ప్రకటించి, బీజేపీతో పాటు మెజారిటీ సీట్లు గెలుచుకున్నాయి. అంతేకాక, ఇండియా కూటమికి 232 సీట్లు లభించినప్పటికీ అది పలు పార్టీల సముదాయం. అది ఏ కోశానా ఈ అయిదేళ్లలో మోదీ ప్రభుత్వానికి ఢోకా కల్పించే అవకాశాలు లేవు. ఒకసారి 145, రెండోసారి 206 సీట్లు సాధించిన కాంగ్రెసే పదేళ్లు పరిపాలన నిర్వహించగలిగినప్పుడు 240 సీట్లు సాధించిన మోదీ ఎందుకు సమర్థంగా పరిపాలన నిర్వహించలేరు? అతి కష్టమ్మీద వంద సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ మరో 30, 40 సీట్లను అదనంగా సాధించి ఉంటే పరిస్థితులు వేరుగా ఉండేవి. కాని ప్రజలు భిన్నంగా తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను బలంగా ఏకం చేయగలిగిన జయప్రకాశ్ నారాయణ్, సూర్జిత్ వంటి నేతలు లేనందువల్ల అది కలిసికట్టుగా పోటీ చేయలేకపోయింది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించినప్పటికీ కాంగ్రెస్, ఇతర పక్షాలు సామాజిక సమీకరణలు తమకు అనుకూలంగా మారేందుకు గట్టిగానే కృషి చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వందకు పైగా ఎంపీల్లో 37 మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు కావడం గమనార్హం. వీరిలో అత్యధికులు 50 శాతం పైగా ఓట్లను సాధించారు. ఆశ్చర్యకరమేమంటే 5 జనరల్ సీట్లలో ఈ వర్గాలు గెలిచాయి. క్రమంగా కాంగ్రెస్ తన మూలాల్లోకి ప్రవేశిస్తున్నదనడానికి ఇది ఉదాహరణ. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో కేవలం అయిదు సీట్లు సాధించిన సమాజ్‌వాదీ పార్టీ ఈ సారి 37 సీట్లు సాధించడానికి ప్రధాన కారణం పెద్ద సంఖ్యలో దళితులు కూడా బీఎస్పీని వదిలి ఎస్పీ వైపు మొగ్గుచూపడం. యూపీలో ఇండియా కూటమికి యాదవ, ముస్లిం ఓట్లు సంఘటితం కావడం మాత్రమే కాక దళితులు కూడా అధిక సంఖ్యలో మద్దతునీయడం బీజేపీ విస్మరించదగిన పరిణామం కాదు. బీజేపీ గతంలో 224 సీట్లలో 50 శాతం పైగా ఓట్లను సాధిస్తే ఈ సారి కేవలం 156 సీట్లలోనే 50 శాతం పైగా ఓట్లు సాధించడం కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన విషయమే. బిహార్‌లో నితీశ్, చిరాగ్ పశ్వాన్, జితన్ రాంమాంఝీ వంటి సామాజిక శక్తులు లేకపోతే ఇవాళ ఆ రాష్ట్రంలో ఎన్డీఏ మెజారిటీ సీట్లు సాధించగలిగేది కాదనేది స్పష్టం. బహుశా ఈ విషయం గమనించినందువల్లే మోదీ యూపీ, బిహార్‌కు కేంద్ర కేబినెట్‌లో అత్యధిక మంత్రి పదవులు కల్పించి ఉండవచ్చు. అయితే కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీ నేతలు ఉబ్బితబ్బిబ్బు కానక్కర్లేదు. 2019లో కంటే అది కేవలం రెండున్నరశాతం ఓట్లను అధికంగా సాధిస్తే, బీజేపీ ఒక శాతం కంటే తక్కువ ఓట్లను కోల్పోయింది. సామాజిక న్యాయ ఎజెండాతో ఎన్నికల్లో ప్రవేశించిన ఇండియా కూటమి ఈ ఎజెండాను అన్ని చోట్లా ప్రజల్లోకి తీసుకువెళ్లలేకపోయినందువల్ల అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. తెలంగాణలాంటి చోట్ల బీజేపీ ఉధృతిని అరికట్టలేకపోయింది. దాదాపు 40 శాతం మేరకు దళితులు, ఆదివాసీలు ఉన్న ఒడిషాలో బిజూజనతాదళ్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆదరిస్తున్న విషయం తెలిసినప్పటికీ కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర పోషించింది. 35 శాతం దళితులు, ఆదివాసీలు ఉన్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతున్నా, ఆపగలిగే నేతలు ఆ పార్టీలో లేరు. ఛింద్వారా వంటి కాంగ్రెస్ కంచుకోటలో కూడా బీజేపీ విజయం సాధించింది. సామాజిక పరిస్థితులు పూర్తిగా పరిపక్వం కాకుండా సమాజంలో ఏ మార్పూ సంభవం కాదని. మార్పుకు దోహదం చేసే శక్తులు ఇంకా బలహీనంగా ఉన్నాయని ఈ ఎన్నికలు నిరూపించాయి. అందువల్లే బహుశా భారత ప్రజలు మోదీని పూర్తిగా తిరస్కరించాలని అనుకోలేదని రుజువయింది. మోదీ ఆకర్షణ, ఆయన భావజాలం, ఆయన హావభావాలు, విన్యాసాలు ఆయన పట్ల ప్రజల్లో పూర్తిగా వికర్షణ కల్పించలేకపోయాయి. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆయనకు కూడా ఒక సందేశాన్ని ఇచ్చాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ ప్రజాస్వామిక పోరు పూర్తిగా మోదీ పేరుపైనే జరిగినందువల్ల ఎన్నికల ఫలితాలు కూడా ప్రజలు మోదీని దృష్టిలో ఉంచుకున్నవే అని చెప్పక తప్పదు. ఆ విషయం గ్రహించినందువల్లే మోదీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచీ పూర్తిగా మారిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడానికి బదులు నేరుగా ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి తన నివాసంలోనూ, సెంట్రల్ హాలులోను చంద్రబాబు పక్కన కూర్చుని చెణుకులు విసురుతూ, నవ్వుతూ వ్యవహరించిన తీరు, మిత్రపక్షాల పట్ల ప్రదర్శించిన స్నేహశీలత విస్మరించదగిన దృశ్యాలు కావు. ఎన్డీయే భారతీయ ఆత్మ అని ప్రకటించిన మోదీ, జాతీయ ప్రయోజనాలతో ప్రాంతీయ ఆకాంక్షలు ముఖ్యమని చెప్పిన చంద్రబాబు అభివృద్ధి ఎజెండాలు పరస్పరం భిన్నమైనవి కావు. వారిద్దరి ఎజెండా ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ఎజెండాకు భిన్నంగా ఏమీ లేదు. అందుకు ప్రత్యామ్నాయ ఎజెండా ఎక్కడా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రజల తీర్పుకు అనుగుణంగా వ్యవహరించడం మంచిదని గ్రహించినందువల్లనేమో ఎన్డీఏ నేతల మధ్య సఖ్యత చాలా సహజంగా కనిపిస్తోంది.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

### జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

### రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

### ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.


**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

### ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

### తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

### హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.


**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.

# లుక్కే కాదు రేటు కూడా టాప్ లేపేస్తుంది..!





షాలినీ పాండే తన చిత్రాలతో మిమ్మల్ని ప్రేమలో పడేలా చేస్తుంది

సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ వరుస సినిమాలతో దూసుకెళ్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల కన్నా అమ్మడికి ఛాలెంజింగ్ రోల్స్ లో చేయడమే చాలా ఇష్టంగా అనిపిస్తుంది. కెరీర్ లో తనని నిలబెట్టిన ప్రతి సినిమాలో కీర్తి తన బెస్ట్ పర్ఫార్మెన్స్ తో మెప్పించింది. మహానటి సినిమాతో నేషనల్ అవార్డు సైతం అందుకున్న కీర్తి సురేష్ ప్రతి సినిమాకు తన మొదటి సినిమాలానే కష్టపడుతుంది. తెలుగు, తమిళంలో స్టార్ హీరోల సరసన నటిస్తున్న కీర్తి సురేష్ ప్రయోగాలకు కూడా పెద్ద పీట వేస్తుంది. ఇక ఈ మధ్యనే బాలీవుడ్ ఆడియన్స్ కు కూడా తన టాలెంట్ చూపించాలని అక్కడ అడుగు పెట్టిన కీర్తి సురేష్ అక్కడ కూడా రాణించాలని చూస్తుంది. సినిమాలే కాదు సినిమాల గ్యాప్ లో కీర్తి సురేష్ ఫోటో షూట్స్ తో కూడా ఆడియన్స్ ను అలరిస్తుంది. లేటెస్ట్ గా కీర్తి సురేష్ శారీ లుక్ లో సర్ ప్రైజ్ చేసింది.

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ శారీలో కనిపించింది. ఆ తర్వాత అదే శారీ లుక్ తో కొన్ని ఫోటో షూట్స్ చేసింది. డిజైనర్ శారీగా కనిపిస్తుండగా అందులో కీర్తి సురేష్ ఎంతో ముద్దొస్తుంది. అంతేకాదు ఈ శారీ ధర కూడా ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక న్యూస్ హడావిడి చేస్తుంది. శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ కట్టుకున్న శారీ అక్షరాల 2,99,000 రూపాయలని టాక్.

అంటే 3 లక్షల రూపాయల ఖరీదైన శారీలో కీర్తి సురేష్ దర్శనమిచ్చింది. తాను ఎంత పెద్ద హీరోయిన్ అయినా కూడా అమ్మాయే కాబట్టి శారీలు, బ్యూటీ కేర్ ల మీద ఎక్కువ ఖర్చు పెట్టేస్తున్నారు. ఇక అమ్మడి సినిమాల విషయానికి వస్తే తమిళంలో 3 సినిమాలు చేస్తున్న కీర్తి సురేష్ తెలుగులో రెండు సినిమాలకు నటించేందుకు గాను చర్చలు జరుగుతున్నాయి.

లాస్ట్ ఇయర్ దసరాతో తెలుగు ఆడియన్స్ ముందుకొచ్చిన ఆ సినిమాలో వెన్నెల పాత్రలో మరోసారి తన సత్తా చాటగా చిరంజీవితో కలిసి భోళా శంకర్ సినిమాలో కూడా నటించింది. అయితే ఆ సినిమా రిజల్ట్ ఏంటో అందరికీ తెలిసిందే. తెలుగులో చేస్తే ఒక మళ్లీ ఒక సూపర్ హిట్ సినిమానే చేయాలని అనుకుంటుంది అమ్మడు అందుకే కాస్త టైం తీసుకుంటుందని చెప్పొచ్చు.



నికితా దత్తా అద్భుతమైన డాంగే ప్రమోషన్స్ లుక్‌తో స్పాట్‌లైట్‌ని దొంగిలించింది!

# కేన్స్ 2024 ఉత్సవంలో ఇండియా బెస్ట్ వీళ్లే

'కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్%-% ప్రత్యేకత గురించి చెప్పాల్సిన పని లేదు. స్టార్లు - దిగ్గజాలకు తమ ఫ్యాషన్ శైలి సెన్సిబిలిటీలను ప్రదర్శించడానికి రన్‌వేగా పనిచేస్తుంది. భారతీయ తారలు, దేశంలోని ప్రభావశీలురు తమ స్టైల్, ఫ్యాషన్ సెన్స్.. సంస్కృతి తాలూకా తేజస్సును వారి వారసత్వాన్ని ప్రపంచం గుర్తించడానికి ఈ అవకాశాన్ని స్థిరంగా ఉపయోగించుకున్నారు. ప్రపంచ వేదికపై తమ దేశం నుంచి ప్రత్యేకమైన శైలిని ప్రదర్శిస్తున్నారు.

గత రెండు దశాబ్దాలుగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెగ్యులర్ గా మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ పాల్గొంటున్నారు. 2024 ఎడిషన్‌లో మోనోక్రోమ్ గౌనులో ఫల్గుణి షేన్ పీకాక్ డిజైన్ చేసిన 3%ఐ% మెటాలిక్ డ్రెస్ లో కనిపించారు. 2024 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐష్ రెండవ ప్రదర్శనలో డిజైనర్ ద్వయం ఫల్గుణి షేన్ పీకాక్ రూపొందించిన మెరిసే నీలం, వెండి గౌనును ధరించారు.ఎనిమిది సంవత్సరాల తర్వాత కేన్స్ రెడ్ కార్పెట్‌పై అబ్బురపరిచేలా తిరిగి రీఎంట్రీ ఇచ్చిన శోభితా ధూళిపాళ తన స్టైలిష్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. నమ్రతా జోషిపురా %-%కార్డెలియా జంప్‌సూట్%-%ను ధరించి ధూళిపాళ ఘనమైన పునరాగమనంతో ఆకట్టుకుంది. శోభిత ఇటీవల కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది.

అందాల కథానాయిక కియారా అద్వానీ ఫ్రెంచ్ రివేరాలో డిజైనర్ ప్రబల్ గురుంగ్ నుండి డ్రేప్డ్ ఐవరీ క్రేప్ బ్యాక్ శాటిన్ డ్రెస్‌లో మొదటిసారి కనిపించింది. కేన్స్ లో మరోసారి బాలీవుడ్ హాట్ గాళ్ ఊర్వశి రౌటేలా తన తొలి ప్రదర్శనతోనే హెడ్ టర్నర్ గా మారింది. ఆ ఇద్దరు హాట్ గాళ్స్ ప్రదర్శనకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది ఫిదా అయ్యారు. హీరామండిలో అద్భుత నటనతో ఆకట్టుకున్న అదితీరావ్ హైదరీ కేన్స్ ఉత్సవంలో ప్రస్తుతం సందడి చేస్తోంది. అదితీ ఫ్యాషన్ గేమ్ కి అద్భుత స్పందన దక్కుతోంది. అలాగే జాక్విలిన్ ఫెర్నాండెజ్ మరోసారి అల్ట్రా గ్లామరస్ లుక్ తో ఆకట్టుకున్నారు.



**భారతీయ ప్రభావశీలులు**

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇన్‌ఫ్లుయెన్సర్‌లు కూడా రెగ్యులర్‌గా సందడి చేస్తున్నారు. ఈ సంవత్సరం అనేక మంది భారతీయ ప్రభావశీలురు (ఇన్ ఫ్లూయెన్సర్లు) వివిధ బ్రాండ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తూ రెడ్ కార్పెట్‌పై నడుస్తున్నారు. అంకుష్ బహుగుణ, ఆర్జే కరిష్మా, నాన్సీ త్యాగి, నిహారిక, ఆస్తా షా తదితరులు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. వీరంతా రిపీటెడ్ గా వేదికపై కనిపిస్తున్నారు.

**కొత్త వాళ్లకు ఛాన్స్:**

ఉత్తరప్రదేశ్‌కు చెందిన వర్ధమాన తార నాన్సీ త్యాగి, కేన్స్ 2024లో తన అరంగేట్రంతో అందరిదృష్టిని ఆకర్షించింది. అద్భుతమైన పౌడర్ పింక్ గౌను ... ఎంబ్రాయిడరీ చీరలో ప్రేక్షకులను విస్మయానికి గురిచేసింది. దేశంలో చెప్పుకోదగ్గ ఫ్యాషన్ శక్తిగా గుర్తింపు సంపాదించుకుంది. పంజాబీ సంగీత సంచలనం సునంద శర్మ కేన్స్ రెడ్ కార్పెట్ పై వెలుగులు విరజిమ్మింది. పంజాబీ సంస్కృతి కి చెందిన కాలాతీత సౌందర్యాన్ని ఈ ఏదికపై ప్రదర్శించారు. ఎరుపు రంగు సూట్ .. ఐవరీ అనార్కలీ, సాంప్రదాయ బంగారు ఎంబ్రాయిడరీ ఉపకరణాలతో అలంకరించి రెడ్ కార్పెట్ పై ఎంతో అందంగా కనిపించింది. భారతీయ ఫ్యాషన్ ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేయడం కొనసాగిస్తున్నందున కేన్స్ 2024లో ఈ తారల శైలి గొప్పతనం హైలైట్ అయింది. ప్రతి ప్రదర్శనతో వారు ఫ్యాషన్ గేమ్ సరిహద్దులను పునర్నిర్వచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులపై శాశ్వత ముద్ర వేస్తున్నారు.